TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :116 | prajadivvs57@gmail. com | శనివారం , ఫిబ్రవరి-21, 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-

# గ్లోబల్ లీడర్ భారత్ కావాలి



## ఏఐ విప్లవానికి హైదరాబాద్ వార్ రూమ్

### కేంద్రంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

### మానవ మేధస్సుకు ఏఐ సవాల్.. ■ అవకాశాలను అందుకుందాం

### ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**గతంలో పారిశ్రామిక విప్లవం, సాఫ్ట్‌వేర్ విప్లవాలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో, ఇప్పుడు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విప్లవం కూడా అదే స్థాయిలో మానవ పరిణామ క్రమాన్ని మలుపు తిప్పబోతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏఐ రంగంలో భారత్ ప్రపంచ నాయకత్వం వహించేందుకు పలు కీలక ప్రతిపాదనలు చేశారు.**

**న్యూఢిల్లీ:** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్ల వం నడుస్తోందని, అందులో భాగమే ఏ ఐ విప్లవమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు

మిగతా 2 లో




# ఏఐ సమ్మిట్‌లో హైడ్రామా

- చొక్కాలు విప్పి కాంగ్రెస్ కార్యకర్తల వీరంగం!
- ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- అంతర్జాతీయ వేదికపై అప్రతిష్ట.. ఇది 'నేషనల్ షేమ్' అంటూ బీజేపీ ఫైర్

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం



- వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి




2

## సిగరేట్ కాల్చొద్దు అన్నందుకు..

పెట్రోల్ బంకులో నిప్పు పెట్టిన ఉన్మాది!

బైక్ ట్యాంకులోకి వెలిగించిన లైటర్ విసిరిన వైనం

ఎగసిపడిన మంటలు.. అప్రమత్తమైన సిబ్బంది



## ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై బ్రిటన్‌లో తీవ్ర దుమారం

మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్



## ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలు

**గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు**

నోడల్ అధికారుల నియామకానికి ప్రభుత్వం ఆదేశం

# రైతులపై పగబట్టారా?

## దేవాదుల మోటార్లు ఎందుకు ఆపారు?



- గోదావరిలో నీరున్నా పొలాలకు ఎందుకు ఇవ్వరు?
- 10 రోజులుగా ఆగిన మోటర్లు.. ఎండిపోతున్న 60 వేల ఎకరాల పంటలు
- సీఎంకు హరీశ్‌రావు ప్రశ్న

అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం పగబట్టినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించిన ఆయన, దేవన్నపేట పంప్‌హౌస్ వద్ద ఆగిపోయిన దేవాదుల మోటర్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



2

## కర్రెగుట్టల్లో పేలిన ఐఈడీ బాంబు

జవాన్‌కు తీవ్ర గాయాలు.. హైదరాబాద్‌కు తరలింపు



## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

పరస్పర విమర్శలు దురదృష్టకరం

వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం

హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పర్యవేక్షణ

సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం

## అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం

కరాటే కల్యాణి స్పష్టీకరణ



2

# డిజిటల్ గవర్నెన్స్‌లో ఆదర్శం

- 'తెలంగాణ రైజింగ్-2047'లో ట్రాన్స్‌ఫార్మేషన్ టూల్‌గా టెక్నాలజీ
- కృత్రిమ మేధ ప్రజలకు చేరువ కావాలి
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



## వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

- డీపీఆర్వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్



జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డీపీఆర్వోలను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక ఆదేశించారు. జిఓ 252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.



2

## ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు



# ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలు

**ప్రజానావ, మెదక్:** జిల్లాలోని రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాంతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గుడ్డు కూర తిన్నారు. అయితే అదే గుడ్డు కూరను రాత్రికి పులుసగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలుస్తోంది. తద్వారా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పది విద్యార్థులు తిరిగి కోలుకున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

# గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు

**నోడల్ అధికారుల నియామకానికి ప్రభుత్వం ఆదేశం**

:గురుకుల విద్యార్థుల సంక్షేమంపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే నోడల్ అధికారుల నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్ సిద్ధం చేయాలని సూచించింది. జిల్లా షెడ్యూల్ ప్రకారం.. తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆకస్మిక సందర్శనలతో పాటూ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. తనిఖీ నివేదికలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అధికారులు తీసుకున్న చర్యల వివరాలు వెంటనే తెలియజేయాలని హుకుం జారీ చేసింది. ప్రతి నెలా 5వ తేదీలోపు నివేదిక సమర్పణని తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం

**పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతా.. ● కరాటే కల్యాణి స్పష్టీకరణ**





అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం.. పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతానని కరాటే కళ్యాణి స్పష్టీకరించారు. హిందూ దేవుళ్లనే కాకుండా.. భారతదేశ ఔన్నత్యాన్ని కించపరిచే విధంగా తెలుగు యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేశ్ వ్యాఖ్యలు చేశారని ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్వేశ్ లాంటి వారిని ఉపేక్షించకూడదని హెచ్చరించారు. ఫాలోవర్స్ ఉంటే ఏది మాట్లాడితే అది చెల్లుబాటు అవుతుందని అనుకుంటే కుదరదని వార్నింగ్ ఇచ్చారు. హిందూ దేవుళ్లను కించపరిచినందుకే అన్వేశ్‌పై కేసు పెట్టామని.. తమ ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని కరాటే కల్యాణి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. అన్వేశ్ జీరోకు వచ్చారని.. ఎక్కడ స్టార్ట్ అయ్యారో.. అక్కడికే రావాలన్నది తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. అన్వేశ్‌లో మేకపోతు గాంభీర్యం కనిపిస్తోందని విమర్శించారు. యూట్యూబ్ పోతే ఫుడ్డు లేదన్న భయం అతనికి పట్టుకుందని కరాటే కల్యాణి ఎద్దేవా చేశారు. ఇన్‌స్టాగ్రామ్ బ్యాన్ అయ్యాక బుర్ర లేకుండా అతను మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అన్వేశ్ మానసిక స్థితి కూడా బాగోలేదని చెప్పుకొచ్చారు. అన్వేశ్ పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు తన పోరాటం కొనసాగుతోందని స్పష్టం చేశారు. అన్వేశ్‌ను భారతదేశం రప్పించడమే తమ లక్ష్యమని కరాటే కల్యాణి పేర్కొన్నారు.

# కర్రెగుట్టలో పేలిన బాంబు

**జవాన్‌కు తీవ్ర గాయాలు..హైదరాబాద్‌కు తరలింపు**

జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పామునూరు సమీపంలోని కర్రెగుట్టలో జవానులు సెర్చ్ అపరేషన్ చేస్తుండగా ఐఈడీ బాంబు పేలి జవానుకు గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్రెగుట్టల్లోని పామునూరు, జెల్లా గ్రామాల సమీపంలో 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బృందాలు శుక్రవారం సెర్చు అపరేషన్ నిర్వహించాయి. ప్రమాదవశాత్తు ఐఈడీ బాంబు పేలి నవజీత్ అనే జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పోలీసు బృందాలు పామూనూరు నుంచి జెల్లా గ్రామానికి రోడ్డు వేసే క్రమంలో 11 ఐఈడీ బాంబులను గుర్తించి నిర్వీర్యం చేశారు. 12 వ బాంబును గుర్తించి నిర్వర్యం చేసే క్రమంలో పేలి ఈ ప్రమాదం జరిగింది. జవాన్ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటినా వెంకటాపురం తరలించి హెలికాప్టర్‌లో మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు.



# గ్లోబల్ లీడర్ భారత్ కావాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చుకోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని



పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

**జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు**



ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ సర్‌కు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు. మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. రాబోయే ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ

- ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు
- పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి
- దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి
- కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్‌లో మంత్రి తుమ్మల




తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖలతో పాటు హిందుస్తాన్‌యూనిలివర్‌లిమిటెడ్‌ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ తోటల కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతు సింగిరెడ్డి బలరాం వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడారు. సాంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగు ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో సాగు విస్తరణకు రూ.456 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన కర్మాగారం త్వరలో అందుబాటులోకి రానుందని చెప్పారు. ఆయిల్ పామ్ పంట నాలుగేళ్లలో దిగుబడి ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. రైతులకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ అందిస్తున్నామని, మొక్కలు, ఎరువులు, చుక్కల నీటి సదుపాయం రాయితీపై ఇస్తున్నామని తెలిపారు. ఎకరానికి సంవత్సరానికి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని, మార్కెట్ సమస్యలు లేని పంట ఇదేనని వివరించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని రైతులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల మాదిరిగా కామారెడ్డి జిల్లా కూడా ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవాలని సూచించారు. హిందుస్తాన్‌యూనిలివర్‌లిమిటెడ్‌ప్రతినిధి వరుణ్ మెహత మాట్లాడుతూ సాగు, మార్కెటింగ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. చుక్కల నీటి సదుపాయానికి అదనంగా రూ.5,000 ప్రోత్సాహకం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మదన్ మోహన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# సిగరేట్ కాల్చొద్దు అన్నందుకు..

- పెట్రోల్ బంకులో నిప్పు పెట్టిన ఉన్మాది!
- బైక్ ట్యాంకులోకి వెలిగించిన లైటర్ విసిరిన వైనం.. ఇద్దరు నిందితుల అరెస్ట్

**రాయ్‌పూర్:** పెట్రోల్ బంకులో నిప్పు రాజేయడం ఎంత ప్రమాదకరమో తెలిసినా.. కేవలం సిగరెట్ కాల్చొద్దని చెప్పినందుకు ఒక వ్యక్తి పెట్రోల్ బంకుకే నిప్పు పెట్టిన భయానక ఘటన ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో చోటుచేసుకుంది. మంటలు ఎగసిపడుతున్న సమయంలో సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. రాయ్‌పూర్‌లోని ఉర్లా ప్రాంతంలో ఉన్న ఒక పెట్రోల్ బంకు వద్దకు ఫిబ్రవరి 18న రాత్రి ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చారు. సిబ్బంది బైక్‌లో పెట్రోల్ నింపుతుండగా, వెనుక కూర్చున్న వ్యక్తి కిందకు దిగి నిబంధనలకు విరుద్ధంగా సిగరెట్ వెలిగించేందుకు ప్రయత్నించాడు. అది గమనించిన బంకు ఉద్యోగి.. ఇక్కడ సిగరెట్ కాల్చడం ప్రమాదకరమని, కాల్చవద్దని వారించాడు. సిబ్బంది వారించడంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన ఆ వ్యక్తి, తన చేతిలో ఉన్న లైటర్‌ను వెలిగించి ఏకంగా పెట్రోల్ నిండుతున్న బైక్ ట్యాంకులోకి విసిరాడు. క్షణాల్లోనే పెట్రోల్ ట్యాంకు నుండి భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఒక్కసారిగా మంటలు రావడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి, బంకు సిబ్బంది భయంతో పరుగులు తీశారు. ప్రమాదాన్ని పసిగట్టిన మరో ఉద్యోగి వెంటనే ఇంధన సరఫరాను నిలిపివేసి, అగ్నిమాపక పరికరంతో మంటలను ఆర్పివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పి అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పారిపోతున్న నిందితులను బంకు సిబ్బంది చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితులను ధర్మేంద్ర సింగ్, ఇమ్రాన్ ఖురైషిగా గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. వారి బైక్, లైటర్‌ను స్వాధీనం చేసుకుని, హత్యాయత్నం, పేలుడు పదార్థాల చట్టం కింద పలు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. ఈ దృశ్యాలన్నీ బంకులోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 163 (సెక్షన్ 144) అమలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 20 ప్రజా దివాస్** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ నేపథ్యంలో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాల వద్ద తేది: 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 163 దీఁమా (సెక్షన్ 144) అమల్లో ఉంటుందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

**అమలులో ఉండే నిబంధనలు:**

ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడరాదు. నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద సంచరించరాదు.

పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## పెండ్లి రోజు సందర్భంగా ఆర్థిక సహాయం అందజేత



**ముస్తాబాద్/ ఫిబ్రవరి 20 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన సుంకన్న పెల్లి రిషిత జగదీశ్వర్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వేడుకలకు వృధా ఖర్చు చేయకు ండా గూడెం గ్రామంలో ఉన్న అమ్మ ఫౌండేషన్ కు అనాధల ఆకలి తీర్చడం కొరకు తమ వంతు సహాయముగా పెళ్లి రోజు కానుకగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పౌండేషన్కు అందజేయడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు కుర్ర సావిత్రి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్లి రోజున పురస్కరించుకొని బీదవారి కి బుక్కెడు అన్నం పెట్టే అమ్మ ఫౌండేషన్కు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచిన దంపతులకు ట్రస్టు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇలాంటి ఆలోచనతో వృధా ఖర్చులు పెళ్లిరోజు పుట్టినరోజులు వేడుకలకు ఆర్భాటాలు చేయకుండా ఆకలితో అలమటించే వారికి బుక్కెడు అన్నం పెట్టడానికి ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవడం ఒక వరం లాంటిదని వారు అన్నారు

## అర్హులైన వారికి ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ



**ముస్తాబాద్/ ఫిబ్రవరి 20 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల క్రాంతి మరియు ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు సౌళ్ళ క్రాంతి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి నాయకులు మల్లారపు సంతోష్ రెడ్డి ఎదునూరు గోపి మీసా సంజీవ్ చిట్టినేని శ్రీనివాసరావు పలువురు బిజెపి కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఆర్థిక పునరావస సహాయానికి దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

**- ఐడీఓసీలో నిర్వహించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 20 ప్రజా దివాస్** ఆర్థిక పునరావాస సహాయ పథకానికి సంబంధించి జిల్లాలోని ఆయా మండలాల నుంచి దరఖాస్తు చేసుకు న్న దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దివ్యాంగుల ఆర్థిక సహాయ పునరావాస పథకం కింద జిల్లాకు 14 యూనిట్లు మంజూరు కాగా ఒక్కో యూనిట్ విలువ రూపాయలు 50,000 వేలు. 100% రాయితీ ఉంటుంది. జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 38 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)లో శుక్రవ రం దివ్యాంగులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. 37 మంది దివ్యాంగులు హాజరుకాగా, వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, అర్హతలు పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇంటర్వ్యూలో డీఆర్డీఓ గీత, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న, ఏవో మెప్మా మీర్జా ఫసహత్ అలీ బేగ్ ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామ సభ





**ముస్తాబాద్ ఫిబ్రవరి 20 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శివకేశవ ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు అధికారులు అందరూ సహకరించాలని గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధిలో ముందుంటానని వారన్నారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గుండెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామంలో కొంతమంది సహకారంతో విచ్చలవిడిగా ఇందిరమ్మ కాలనీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని ఒక్క వ్యక్తి 6 ప్లాట్లను అక్రమంగా ఆక్రమించారని ఇట్టి సమస్య పైన నూతన పాలకవర్గం స్పందించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలను కేటాయించాలన న్నారు ఈ సందర్భంగా కేటీఆర్ సేన అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ విద్య వ్యవస్థను అభివృద్ధి చేయాలని పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధం గా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నగర్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గ్రామానికి సంబంధించిన వారికి ఇవ్వకుండా అర్హత లేని వారికి డబ్బు ఫలోభాలకు లోబడి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇతరులకు పంపిణీ చేశారని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇందిరమ్మ కాలనీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ పాలకవర్గ సభ్యులు భాను నరేష్ రాజలింగం సంజీవ్ తలారి గుండయ్య మనోహర్ శీలస్వామి ఈవో రమేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది బిక్షపతి రాజు నర్సింలు ఏఎన్ఎం కొల్లూరి రేణుక రాజనర్సమ్మ ఆశా కార్యకర్తలు సరోజన నిర్మల వకుల దేవిక మంజుల జ్యోతి అంగన్వాడీ టీచర్స్ పద్మ స్రవంతి లత శంకరమ్మ మహిళా సంఘాల సీఏలు స్వాతి లక్ష్మిబాయి సునంద మంజుల రేణుక లావణ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి వర్గానికి సమానహక్కులు, అవకాశాలు మరియు న్యాయం అందించాలి

**-ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 20 ప్రజా దివాస్**



సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, అవకాశాలు మరియు న్యాయం అందించాల్సిన అవసరం ఉందని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది శ్రీ.ఆడెపు వేణు గారు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ గారి ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, ఝూూా శ్రీ. పి.లక్ష్మణాచారి గారి సమన్వయంతో శుక్రవారం తంగళ్లపల్లి మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ (మహిళ), సిరిసిల్లలో రాజనీతి శాస్త్ర విభాగం సహకారంతో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవంను జరుపుకుంటామని, సమానత్వం, సమగ్ర అభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణ మరియు సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ఆచరిస్తున్నామని తెలిపారు. పేదలు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వెనుకబడిన వర్గాలకు న్యాయ సహాయం, విద్య, ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అనేది కేవలం చట్టపరమైన హక్కుల పరిమితిలో కాకుండా, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించడంలో కూడా ప్రతిఫలించాలని అన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి.ఈ.జ్యోతి, న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, కడగండ్ల తిరుపతి, అరుణ, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకురాలు శ్రీమతి.నవ్యశ్రీ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే చేస్తున్న కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్.



**వేములవాడ ఫిబ్రవరి 20 ప్రజా దివాస్** జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా వేములవాడ పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు .ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి, మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ గారు తెలిపారు .తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణాంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ వేములవాడ మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్ గారు మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి గారు గారు వేములవాడ ఎమ్మార్వో జయంత్ కుమార్ ఎంపీడీవో బింగి కీర్తనఎంపీ ఎస్ఓ కురుకుంట్ల తిరుపతి ,మున్సిపల్ బిల్ కలెక్టర్ జ్యోతి మరియు శ్రీనివాస్ మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్ పి ఎదురుగట్ల లక్ష్మి మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో అభివృద్ధి పనులపై సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 20 ప్రజా దివాస్** జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు.సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.



# ఇంటికాడనే రేషన్ బియ్యం

నడుస్తేనే బియ్యం అంటూ ప్రముఖ పత్రిక లో తప్పుడు సమాచారం.
గ్రామంలో కొందరు కావాలని తప్పుడు సమాచారం అందిస్తున్న వైనం.
-అంగన్వాడీ బడి లో నుండి బియ్యం తీసుకచ్చిన ఘనుడు.
- చిన్న పిల్లలకు అందించే బియ్యన్ని ఆరోపణలకు వాడుకున్న అంగన్వాడీ కార్యకర్త భర్త.
- గత 4 సంవత్సరాలనుండి తుర్కపల్లి గ్రామంలో రేషన్ బియ్యం అందుకుంటున్న గ్రామస్తులు.




**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 20 ప్రజా దివాస్** పైన కనబడుతున్న భవనం ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలోని అంబేద్కర్ భవనం గత 4 సంవత్సరాల నుండి ఆ భవనంలోనే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా లేని పోని మాటలతో కావాలని నాపై ఆరోపణలు చేస్తున్నారని తుర్కపల్లి రేషన్ షాప్ నిర్వాహకుడు జెల్ల శ్యామ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి జెల్ల శ్యామ్ అను నేను గత కొన్ని సంవత్సరాలుగా తుర్కపల్లి గ్రామంలోనే రేషన్ బియ్యన్ని పంపిణి చేస్తున్నానని అన్నారు.గ్రామస్తులకు 9 తేది వరకే పంపిణి చెయ్యడం జరిగింది. కొందరు గ్రామస్తులు కిలోమీటర్ దూరం నుండి రేషన్ బియ్యం తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందంటూ తప్పుడు ఫోటోలు సృష్టించి ప్రముఖ

## తప్పుడు సమాచారం సరికాదు

గ్రామాల్లోనే బియ్యం సరఫరా చేస్తుండడం పట్ల కొందరు ఓర్వలేకనే తప్పుడు సమాచారం అందిస్తున్నారని అన్నారు.ఊర్లో నే రేషన్ బియ్యం తీసుకుంటున్నా మని అన్నారు. ఇలాంటి తప్పుడు సమాచారం ఎవ్వరు నమ్మొద్దని తెలిపారు.



**తాడూర్ నర్సయ్య, తుర్కపల్లి, ముస్తాబాద్**

## నడవకుండానే బియ్యం సరఫరా

తుర్కపల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా తుర్క పల్లి గ్రామంలోని అంబేద్కర్ భవనాల్లోనే బియ్యం సరఫరా చెయ్యడం హర్షనీయమ న్నారు.దూరాన్ని తగ్గించి బియ్యాన్ని అందించడం గొప్ప విషయమని తెలిపారు.



**జిల్లా మల్లయ్య, తుర్కపల్లి, ముస్తాబాద్**

# సింగరేణి కాలరీస్ మణుగూరు స్కౌట్స్ గైడ్స్ యూనిఫార్మ్స్ - క్రీడా విజేతకు సన్మానం



**ఫిబ్రవరి 20 భద్రాద్రి కొత్తగూడెం ప్రజా దివాస్** మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చాంబర్ లో సింగరేణి పాఠశాల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు గైడ్స్ యూనిఫార్మ్స్ జిఎం చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, సేవా భావం, నాయకత్వ లక్షణాలు మరియు దేశభక్తి భావాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు మరియు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ సమానంగా రాణించాలని, ఇటువంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు.అలాగే సింగరేణి పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న కుమారి వై. యమునా ఇటీవల నిర్వహించిన కుంపూ అండ్ ఉషు ఛాంపియన్ షిప్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించడం పట్ల దుర్గం రామచందర్, జనరల్ మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సాధన పాఠశాలకు మరియు మణుగూరు ఏరియాకు గర్వకారణమని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వై. యమునా తన విజయానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరియు తల్లిదండ్రుల సహకారం కారణమని తెలిపింది. ఆమె విజయాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా కృషి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జనరల్ మేనేజర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఒ పాఠశాల కరస్పాండెంట్ సలగల రమేష్ , ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి, గైడ్ టీచర్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**ఫిబ్రవరి 20 భద్రాద్రి కొత్తగూడెం ప్రజా దివాస్** ఎల్లందు మండలం బోయి తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండా వాసులు సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు.కలెక్టర్ చేతుల మీదుగా భోగ్ కార్యక్రమం నిర్వహించబడగా, అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.మారుమూల ప్రాంతమైన ఈ తండాలో విద్యావంతులు ఎదగడం ప్రశంసనీయమని, ఉన్నత విద్య సాధించిన వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందాలని సూచించారు.తమ తండాకు జిల్లా కలెక్టర్ పర్యటనపై తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డా. బన్సీ, డా. సునీంద్ర, డా. రామ్ నివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ నుగిళ్ల మల్లయ్య

**పెద్దపల్లి ఫిబ్రవరి 20(వెలుగు నిఘా)** పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ,అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మేడం మరియు అడిషనల్ కలెక్టర్ ( రెవిన్యూ ) వేణు లను మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది ఈసందర్భంగా వారు చైర్మన్ నూగిల్ల మల్లయ్య కి శాలువ కప్పి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టీపీఎస్ వినయ్, అకౌంటెంట్ నాగవేణి పాల్గొన్నారు



## వార్డు సభ్యుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఎం పి ఓ పల్నాటి వెంకటేశ్వరరావు ని ఘనంగా సన్మానించిన ...ఉపసర్పంచ్, వార్డు సభ్యులు



**ఫిబ్రవరి 20 భద్రాద్రి కొత్తగూడెం ప్రజా దివాస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం... నూతనంగా ఎన్నికైనటువంటి పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయంగా ఐదు రోజులు శిక్షణా తరగతులు ముగించుకున్న సందర్భంగా.. మణుగూరు మండల ఇంచార్జ్ ఎంపీడీవో ఒ ఎంపీ ఓ పల్నాటి వెంకటేశ్వరరావు ని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు ధన్యవాదాలు తెలిపిన. సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు.. బర్మావత్ నరసింహారావు, ఎస్కే రహీం పాషా, బానోతు గణేష్, వాంకుడోత్ నాగేంద్ర బాబు, కోల్లపిన్ని మానస, ఇనగాల మంగతాయి, బిరుదురాజు శ్రీదేవి, ఎస్.కె కరిష్మా , ఎదలపల్లి శారద, మూడ్ తిరుమల, బోడ బిరమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలక దశ

**- నంది మేడారం కోర్టు న్యాయవాది ఆకారి రాజేశం**





**ధర్మారం, ఫిబ్రవరి 20 ప్రజా దివాస్:** ధర్మారం మండలం కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నంది మేడారం కోర్టు న్యాయవాది ఆకారి రాజేశం శుక్రవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. ఈ దశలో తీసుకునే నిర్ణయాలం, క్రమశిక్షణ, కృషి విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. చదువు కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇవి వారి విజయానికి చిన్న ప్రోత్సాహం మాత్రమేనని తెలిపారు. రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం కే. సత్యం, ప్రైమరీ హెచ్ఎం మధు, ఉపాధ్యాయులు పి. మురళి, ఆర్. శ్రీనివాసచారి, కే. కనకయ్య, ఏ. మధుకర్, శేషగిరిరావు, నాగయ్య, గోపాల్ తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అండాశయంలో డేర్మయుడు సిస్ట్ ఉందని మహిళకు అధునాతన పద్ధతిలో అత్యవసర శస్త్ర చికిత్స

**డాక్టర్ అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ వైద్య బృందాన్ని అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్**



**పెద్దపల్లి ఫిబ్రవరి 20 ప్రజా దివాస్** పెద్దపల్లి పట్టణానికి చెందిన 33 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపు నొప్పి తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక సదరు పేషెంట్ కు పరీక్షలు జరపగా పేషెంట్ కు ఎడమ వైపు అండాశయంలో డేర్మయుడు సిస్ట్ ఉందని గుర్తించి. వెంటనే ఆ మహిళకు అధునాతన పద్ధతిలో డాక్టర్ అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోప్ పద్ధతిలో అత్యవసర శస్త్ర చికిత్స చేసి ఆ సిస్ట్ ను తీసివేయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అమరసింహ రెడ్డి, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రవళిక మరియు డాక్టర్ స్వాతి.ఈ సర్జరీ చేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను, కంటి శస్త్ర చికిత్సలు,ఫిజియోథెరపీ సేవలు ప్రసూతి సేవలు హిస్టరెక్టమీ సేవలు, ఆర్థో సేవలు ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు